www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం 10, జూన్ 2024 పేజీలు : 4

## మోడల్ మున్సిపాలిటీగా.. మధిర



4లో..

- మధిర ఉజ్వల భవిష్యత్తు మనందరి బాధ్యత..
- 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు..
- మధిర మున్సిపాలిటీ సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

మధిర మున్సిపాలిటీ అభివృద్ధిలో ఓ మోడల్ గా తీర్చిదిద్దేందుకు అధికారులు, స్థానిక నేతలు సమిష్టిగా కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ అధికారులు, పాలకవర్గం, అఖిలపక్ష నేతలతో కలిసి మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, ప్రస్తుతం ఉన్న సమస్యల పై డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారు మధిర అభివృద్ధిని చూసేందుకు వచ్చేలా అంతా కృషి చేయాలని కోరారు. మధిర పట్టణానికి ఉజ్వల భవిష్యత్తు ఉంది అది మనందరి బాధ్యత, అభివృద్ధిని భారంగా భావించే వారిని వదిలించుకునేందుకు సిద్ధంగా ఉండాలని సున్నితంగా హెచ్చరించారు. కోడు ముగిసిన వెంటనే ఒక్కరోజు కూడా వృధా కాకూడదనే ఉద్దేశంతో మధిర పట్టణ అభివృద్ధి లక్ష్యంగా ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలన అభివృద్ధి రెండిటిని గాటిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, మధిరకు పెద్ద ఎత్తున నిధులు వస్తాయి అన్న ఆశతో ప్రజలు ఉన్నారు.. కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ కలిసి రావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు గాను రూ.128 కోట్లు కేటాయిస్తూ ఇప్పటికే జీవో విడుదలైన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, శానిటేషన్, తాగునీరు, విద్యుత్తు ఇలా ఏ విషంలోనైనా మధిర పట్టణంలో ఇబ్బంది ఉండదు అన్న భరోసా కల్పించాలి అన్నారు. అధికారుల పని తీరుపై ప్రతినెల సమీక్ష చేస్తాం.

ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్)

## ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావులేదు..


- అర్హులైన వారికే పెన్షన్..
- అక్రమ పద్ధతిలో పొందిన వాటిని రద్దు చేస్తాం..
- తిరుమలాయపాలెం మండల పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) తిరుమలాయపాలెం :** ప్రజా ప్రభుత్వంలో ఎలాంటి పైరవీలకు తావులేదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. అక్రమ పద్ధతిలో పెన్షన్ పొందిన వాటిని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులైన వారికే పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తిరుమలాయపాలెం మండల పర్యటనలో భాగంగా తిరుమలయపాలెం, రమణ తండా, బీసరాజుపల్లి, వెదుళ్ళచెర్వు, పిండిప్రోలు, తెట్టలపాడు, కేశవాపురం, తిప్పారెడ్డి గూడెం, అజ్మీరా తండా, జల్లెపల్లి, జోగులపాడు, హైదర్ సాయిపేట, పడమటి తండా, పాతర్లపాడు, గోల్ తండా, చంద్రు తండా, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, కుక్కల తండా, మేకల తండా, దమ్మాయిగూడెం తదితర గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల కష్టఫలితంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో అర్హులైన


మిగతా2 లో..

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ వి. పి. గౌతమ్



**ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్):** ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమైన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నేపథ్యంలో కలెక్టర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నందు ఏర్పాటు చేయబడిన పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

## కొత్తకొండ వీరన్న భూముల కబ్జా..!



- గుడితో సంబంధమున్న వ్యక్తుల సహకారంతో ఆలయ భూమి స్వాహా
- చర్యలకు సిద్ధమైన దేవాదాయశాఖ అధికారులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/ (అక్షరం న్యూస్):** దేవుని భూములు కాజేసేందుకు కొందరు వక్ర మార్గాన్ని ఎంచుకొని గుడి భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రస్వామి

మిగతా2 లో..



## ప్రశాంతంగా గ్రూప్ -1 ప్రిలిమ్స్

జిల్లా కలెక్టర్ డాక్టర్: ప్రియాంక అల

2లో..

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను జిల్లాలో పకడ్బందీ ఏర్పాట్ల నడుమ నిర్వహించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో పైరవీలకు తావులేదు..

(మొదటి పేజీ తరువాయి)

వారందరికీ ఇళ్ళ స్థలం,ఇళ్ళు ఇచ్చే బాధ్యత తనదన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అనర్హులు పైరవీలు చేసి పెన్షన్ తీసుకుంటే విచారణ చేపట్టి వాటన్నింటినీ ఆపేస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు పెన్షన్ ఇవ్వాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామాల్లో సభలు పెట్టి భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానీ భూమి సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఇళ్ళ పై నుంచి వెళ్లిన హై టెన్షన్ విద్యుత్ లైన్లను కూడా రెండు నెలల్లో మార్పిస్తామని చెప్పారు. వర్షాకాలం సాగుకు చివరి భూముల వరకు నీళ్లు వచ్చే విధంగా అధికారులు చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు ఎంపీపీ, వైస్ ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు,



స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరన్న భూముల కబ్జా..!

(మొదటి పేజీ తరువాయి)

ఆలయ భూములు కాపాడాల్సిన బాధ్యత గల వ్యక్తులే కబ్జాదారులకు మద్దతుగా నిలిచి దేవుని భూములు వారికి కట్టబెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. సర్వే నంబరు 29 లో వీరన్న ఆలయ భూములు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్ళాయి. కాగా గతంలో ఆలయ కమిటీలో ఉన్న ఓ వ్యక్తి కీలక పాత్ర ఉన్నట్లు సమాచారం. ఆలస్యంగా మేలుకొన్న ఆలయ అధికారులు కబ్జా నుండి ఆలయ భూమి కాపాడేందుకు చర్యలు చేపట్టారు. గుడి భూమి కబ్జాపై ఆలయ ఈవో కిషన్ రావును వివరణ కోరగా.. ఆలయ భూమి కబ్జా జరిగిన విషయం నిజమేనని, ఆలయ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలు కూల్చివేస్తామని తెలిపారు. కబ్జా చేసిన భూమిలో సదరు వ్యక్తులు ప్రహరీ నిర్మాణం చేసి, అందులో మరో అక్రమ భవనం నిర్మించే పనిలో పడ్డట్లు తెలుస్తుంది. కాగా దేవుని భూమి కబ్జా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని వీరభద్ర స్వామి భక్తులు కోరుతున్నారు.



# ప్రభుత్వ బడులలోనే మెరుగైన విద్య...





**- బడీ ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలి...**

**- డీఈవో రామారావు...**

**మహబూబాబాద్/కేసముద్రం/జూన్9/అక్షరం న్యూస్:** ప్రభుత్వ బడులలో మెరుగైన విద్య లభిస్తుందని, ఉచిత పాఠ్య పుస్తకాలు,విశాలమైన తరగతి గదులు ఉంటాయని,మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో విద్య నేర్పబడుతుందని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు అన్నారు.ఆదివారం నాడు మండలంలోని ఉప్పరపల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ సుశీల ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో రామారావు పాల్గొని మాట్లాడారు... బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే ప్రధాన లక్ష్యంతోనే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లల కోసం రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఎంతో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని వారితో విద్య నేర్పబడుతుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతులు ప్రైవేట్ పాఠశాలలకు ఉండవని ప్రభుత్వ ప్రైవేటు బడులకు మధ్య వ్యత్యాసం తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో బాగా రాణిస్తారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య కోఆర్డినేటర్ సిఏ సాంబయ్య,ఉపాధ్యాయులు రవీందర్,కోటేశ్వర్లు,ఏకాంబరం,సంపత్ రెడ్డి, కృష్ణమోహన్,దురేష్,మహమ్మద్ అలీ,పిఈటి కొప్పుల శంకర్,గ్రామ కాంగ్రెస్ నాయకులు నూకల వెంకటేశ్వర్లు,కోమల,అరుణ,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ ప్రశాంతం

**- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం/ తల్లాడ జూన్ 9 (అక్షరంన్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ జిల్లా కేంద్రంలో గ్రూప్ -1 పరీక్ష నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఆర్జెసి కళాశాల, క్రియేటివ్ హైస్కూల్, మౌంట్ ఫోర్ట్ హైస్కూల్, సెయింట్ జోసఫ్ హై స్కూల్, కృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్, హార్వేస్ట్ హై స్కూల్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల కళాశాలలను కలెక్టర్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పరీక్షా సెంటర్ లో హాజరైన అభ్యర్థుల బయో మెట్రిక్ హాజరు వివరాలను అడిగి తెలుసుకొని, అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షా రాసే విధంగా, సమయం తెలిసే విధంగా ప్రతి అరగంట సమయానికి బెల్, చివరి 30 నిమిషాలు ఉన్నప్పుడు అలారం బెల్ మోగే విధంగా చూడాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -1 పరీక్షకు మొత్తం 18,403 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, 13,855 మంది విద్యార్థులు హాజరు కాగా, 75.28 శాతం హాజరు నమోదు అయినట్లు, మిగిలిన 4,548 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. పరీక్ష ముగిసిన పరీక్ష అనంతరం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్ పర్యవేక్షణలో హైదరాబాదు నుండి వచ్చిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జెఎస్టి ప్రొఫెసర్ డాక్టర్ ఆర్ దుర్గా రావు, ప్రవీణ్ కుమార్, విజయ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు, ఎస్బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి. రాజ్ కుమార్ అధికారులకు సంబంధిత పరీక్షా మెటీరియల్ ను అందించారు.

## ప్రశాంతంగా గ్రూప్ -1 ప్రిలిమ్స్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోమొత్తం 8,875 మందికి గాను 21 పరీక్ష కేంద్రాల్లో 6,649 మంది పరీక్షకు హాజరైనారని, 2,222 మంది అభ్యర్థులు గైహాజరైనరని హాజరు శాతం 74.95శాతం గా నమోదు అయినదని కలెక్టర్ తెలిపారు.

**ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలి**

10వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, సమస్యలపై ఫిర్యాదులు అందచేయు ప్రజలు ఉదయం 9.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా దరఖాస్తులు అందచేయాలని కలెక్టర్ సూచించారు.

## మోడల్ మున్సిపాలిటీగా మధిర

(మొదటి పేజీ తరువాయి)

నిర్లక్ష్యంగా ఉంటే వదిలించుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మున్సిపాలిటీలో వాహనాలకు %ఱూ% వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు మధిర పట్టణ అభివృద్ధికి సూచనలు చేశారు.

## వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలి ఆత్మహత్య

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), జూన్ 9:** వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఫతేషాపూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. చిరబోయిన సత్తమ్మ (65) అనే వృద్ధురాలు గత కొన్ని సంవత్సరాలుగా ఆనారోగ్యంతో బాదపడుతూ, ఆస్పత్రుల చుట్టూ తిరిగిన ప్రయోజనం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులో ఉన్న గాజులపాటి తానాజీకి చెందిన వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి కూతురు ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్షర సూర్యుడికి అశ్రునివాళి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 9 :**ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత,అక్షర యోధుడు, పద్మ విభూషణ్ అవార్డు గ్రహిత రామోజీ రావు అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం మృతి చెందాడు.ఆదివారం మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద జరిగిన సంతాప కార్యక్రమం రఘునాథపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా మండల పాత్రికేయులంతా కలిసి నల్ల బ్యాడ్జ్ లు ధరించి రామోజీ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు.అనంతరం రెండు నిమి షాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేసారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,బీజేపీ పార్టీ నియోజకవర్గ నాయకుడు సాయి రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి,టీడీపీ పార్టీ మండల నాయకుడు మహ్మద్ జహంగీర్, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి కందుల అనిల్ కుమార్, కోశాధికారి కొన్నే సతీష్,మహ్మద్ దస్తగిరి,సుంకరి శ్రీనివాస్,నాసగోని శ్రీనివాస్,మోదుగు శ్రీనివాస్, బొల్లం రంజిత్,రాసమళ్ళ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రధానిగా మూడవసారి మోడీ ప్రమాణ స్వీకారం

- ఎన్నికల కురుక్షేత్రంలో నిలిచి గెలిచిన నరేంద్ర మోడీ
- తానే ఓ గారెంటీ అనీ ప్రకటించిన మోడీ
- చరిత్రకు అవసరమైనపుడు నాయకున్ని తానే సృష్టిస్తుంది
- నియోజకవర్గ బిజెపి జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్



**కొడకండ్ల,జూన్09(అక్షరం న్యూస్):** కేంద్రంలో ఎన్డీఏలోని భాగస్వామ్య పార్టీల మద్దతుతో నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి పీఠాన్ని అధిరోహించారని,గత పది సంవత్సరాలుగా ప్రధానమంత్రి మోడీ సారథ్యంలో భారత దేశంలో అవినీతి రహిత సుస్థిర పరిపాలన అందించారని,భారతదేశాన్ని ప్రపంచంలో విశ్వ గురు స్థానంలో నిలబెట్టడంలో ప్రధానమంత్రి మోడీ నిరంతరం నిర్విరామంగా శ్రమిస్తూనే ఉన్నారని,సంవత్సరంలో 365 రోజులు నిర్విరామంగా కృషి చేస్తూ ఉన్నటువంటి వ్యక్తిని దేశ ప్రజలందరూ తిరిగి మళ్లీ పట్టం కట్టారని,ఎన్నికల కురుక్షేత్రంలో నిలిచి గెలిచిన నరేంద్ర మోడీ తానే ఓ గారెంటీ అనీ,చరిత్రకు అవసరమైనపుడు నాయకున్ని తానే సృష్టిస్తుందని అందుకే దేశ ప్రధానిగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా కొడకండ్ల మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు బాణా సంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంజాల శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సుంకరనేని సాయి,మండల ఉపాధ్యక్షులు రాపోలు ఉమేష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఉప్పల మహేష్,మండల కార్యదర్శి ఉపేందర్,బూత్ అధ్యక్షులు బోయిని రామకృష్ణ,కమలాకర్, చిదురాల నరేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గంగమ్మ జాతర





**ఖమ్మం/ తల్లాడ జూన్ 9 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఆదివారం గంగమ్మ జాతర కార్యక్రమం ను గ్రామంలోని యాదవులందరూ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు భారీ ఎత్తున బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా డబ్బులు వాయిద్యాలతో వెళ్లి గంగమ్మకు మొక్కులు చెల్లించారు. ప్రతి ఏటా ఇదే నెలలో గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రతి యాదవ కుటుంబం, భక్తి ప్రపత్తులతో అమ్మవారికి గొర్రెపోతులను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ దంపతులు కుటుంబంతో సహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ

ప్రతి సంవత్సరం గ్రామంలో ఈ జాతర ఉత్సవ కార్యక్రమాన్ని జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందని, గంగమ్మ కు మొక్కులు చెల్లించడం వలన వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, పాడి పంటలు తో గ్రామం సుభిక్షంగా సస్యశ్యామలంగా ఉంటుందని నమ్మకంతో దశాబ్దాలుగా ఈ ఉత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రామాలు పాడిపంటలతో కళకళలాడాలని, గ్రామంలో ప్రశాంత జీవనం ఏర్పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో కొండాయిగూడెం మత్స్య శాఖ అధ్యక్షులు మేకల మల్లిఖార్జున రావు,మేకల మహేష్ బాబు, సోమనబోయిన మల్లికార్జున్ లక్ష్మీనారాయణ,చింతల వెంకయ్య, చింతల చిన్న వెంకటేశ్వర్లు, అరి పిన్ని ఫారెస్ట్ వెంకటేశ్వర్లు అల్లిక బక్కయ్య ,కేతబోయిన రాంబాబు, ఎర్రగడ్డ వెంకటేశ్వర్లు, ఎర్రగడ్డ ఉపేందర్ అర్వ లాల్ కృష్ణ, సోమయ్య, అరవ బాబు, అరిపిన్ని అశోక్, వెంకట్రావు, మేకల అన్నపూర్ణ నాగలక్ష్మి,, కమలమ్మ తదితర యాదవ బంధుమిత్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

- పెండింగ్ డి.ఏ ,డి.ఏ ఏరియార్సు ఇవ్వాలి
- గృహ జ్యోతి పథకం వలన ఉపాధి కోల్పోయిన బిల్ కలెక్టర్లను ఆదుకోవాలి...
- మీటర్ రీడింగ్ కార్మికులకు, అన్ మ్యాన్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి...
- ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ వర్కర్లుగా కన్వర్షన్ చేయాలి...
- అందరికీ పెన్షన్ ఇవ్వాలి. ..



**ఖమ్మం/తల్లాడ జూన్ 9 (అక్షరంన్యూస్):** తల్లాడలో కోటగిరి రంగారావు మీటింగ్ హాల్లో తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ తల్లాడ కమిటీ సమావేశం తుమ్మల .ప్రకాశరావు అధ్యక్షతన. జరిగింది. ఇందులో పాల్గొన్న కంపెనీ కార్యదర్శి ఎం ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో అనేక సంవత్సరాలుగా దీర్ఘకాలికంగా సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వీటిని ప్రస్తుత ప్రభుత్వం యాజమాన్యం వెంటనే కల్పించుకొని ఈ సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. అందుకోసం దశలవారీగా డివిజనల్ ఇంజనీర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ లకు దరఖాస్తులు అందజేయడం జరిగిందని, రేపు వరంగల్ సిఎ%శీ% డి ని కలిసి డిమాండ్ల పత్రాన్ని ఇవ్వనున్నట్లు ,,తదుపరి 14వ తేదీ ట్రాన్స్కో సీఎం డి .ని కలవనున్నట్లు, అప్పటికీ సమస్యలు పరిష్కారం కానట్లయితే పోరాటాలను ఉధృతం చేయాల్సి వస్తుందని ఆయన తెలియజేశారు. పెరుగుతున్న సర్వీసులకు అనుగుణంగా ,మారుతున్న వినియోగ దారుల అవసరాలకు అనుగుణంగా కార్మికులను పెంచాల్సిన అవసరం ఉందని కానీ ఆ రీతిలో పెరుగుద ల లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కార్మికులపై విపరీతంగా పనిభారం ఉందని వారు మానసికంగా చాలా కృంగు బాటు గురవుతున్నారని కొంతమంది అనారోగ్య బారిన పడుతున్నారని వారు తెలియజేశారు. ఈ సమావే శాల్లో జిల్లా కార్యదర్శి . కామినేని.నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం మాట్లాడేది పోట్లాడేది ఈ యూనియన్ అనీ కావున సమస్యల పరిష్కారం కావాలంటే ఐక్యంగా పోరాడాలని తెలియజేశారు. సమావేశాలకు సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు. ఉగ్గ%శీ% వెంకటేశ్వర్లు , వైరా .కార్యదర్శి. గురునాథం .తల్లాడ సబ్ డివిజన్ నాయకులు తుమ్మల ప్రకాష్ రావు ,బిల్ కలెక్టర్లు అశోక్, ఆర్టిజన్లు. నాగార్జున . మీటర్ రీడింగ్ కార్మికులు. సురేష్, వంశీ. తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో భాజపా శ్రేణుల సంబరాలు



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 09 (అక్షరం న్యూస్):** భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ మూడోసారి ప్రమాణ స్వీకారం తో పాటుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు కేంద్ర మంత్రి పదవులు వస్తున్న సందర్భంగా ఆదివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి లో బీజేపీ కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.కేంద్ర ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మోదీ నేతృత్వం లో బండి సంజయ్ కు కేంద్ర మంత్రి పదవి రావడం చాలా గొప్ప విషయమని పేర్కొంటూ కార్యకర్తలు మిఠాయిలు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేసారు.మండల శాఖ ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, బొడ్డు అశోక్, పుట్ట ఓంకార్, కానుగంటి మధుకర్ రెడ్డి, రాజు, బాబు, గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అభిమానం గెలిచిన వ్యక్తి తీన్మార్ మల్లన్న

**- పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న గెలుపు హర్షనీయం**
**- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 09(అక్షరం న్యూస్):** ప్రజల అభిమానం గెలిచిన వ్యక్తి తీన్మార్ మల్లన్న అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. మండలంలోని ముల్కనూరులో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రులకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ పట్టభద్రుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తీన్మార్ మల్లన్న పట్టభద్రుల పక్షాన వారి సమస్యలు పరిష్కరించడం కోసం కృషి చేస్తాడని అన్నారు. నిరుద్యోగులకు సమస్యలను పరిష్కరిస్తాడని, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు,నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిర్లక్ష్యం చేసిందన్నారు. యూనివర్సిటీలల్లో ఖాళీ పోస్టులను,వి.సి లను భర్తీ చేయకుండా ప్రైవేట్ యూనివర్సిటీలకు అవకాశం కల్పించడం వల్ల పట్టభద్రులు బిఆర్ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేకమైన ఓట్లు వేశారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, రెండు లక్షల రూపాయలు ప్రతి ఒక్కరికి అకౌంట్లో వేస్తామని, నల్లధనాన్ని వెనక్కి తీసుకొస్తామని హామీ ఇచ్చి మరిచిందన్నారు. నిరుద్యోగులను,సామాన్య ప్రజలను మభ్యపెట్టి, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి ,రైల్వేల లాంటి సంస్థలను ప్రైవేటీకరణం చేసిందని మండిపడ్డారు. తద్వారా బిజెపినీ నమ్మని పట్టభద్రులు ఓటుతో బుద్ది చెప్పారని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, మాడుగుల జయపాల్ ,మాడుగుల సంపత్ కుమార్, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు..



**ఖమ్మం/ తల్లాడ జూన్ 9 (అక్షరంన్యూస్):** బిజెపి నాయకులు దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం అదేవిధంగా తెలంగాణ కేంద్ర మంత్రిగా బండి సంజయ్, జి.కిషన్ రెడ్డి వారు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా తల్లాడ మండల బీజేపీ నాయకులు,తల్లాడ పట్టణం లో కేక్ కాట్ చేసి స్విట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశం లో నరేంద్ర మోడీ నాయకత్వం లో తెలంగాణ కూడ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని, తెలంగాణ కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కు జి.కిషన్ రెడ్డి వారికి అవకాశం కల్పించినందుకు తల్లాడ మండల బిజెపి నాయకులు మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల అప్పుడు 14% ఓట్లు ఉన్న బీజేపీ పార్టీ కి పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి అవి 35% గా పెరగడం జరిగిందని,భవిష్యత్తు లో రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారం చేపట్టే విధంగా ప్రతి నియోజకవర్గం లో పార్టీ బలపడే విధంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అని మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో రాష్ట్రంలో అధికారం ఉన్న కాంగ్రెస్ కు, బి. ఆర్. యస్ కు దిమ్మ తిరిగే విధంగా బీజేపీ పార్టీ కి 8 మంది ఎంపీ అభ్యర్థులను గెలిపించినా తెలంగాణ ప్రజలకు కూడ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బీజేపీ మండల నాయకులు ధూపాటి భద్రరాజు, బీజేపీ మండలప్రధాన కార్యదర్శి గాదె క్రిష్ణ రావు, బీజేపీ పట్టణ నాయకులు తమ్మిశెట్టి. క్రిష్ణ,చాల్లా. నరేష్,వాడవల్లి. నాగేశ్వరావు, పెరిక.కిరణ్, బాలాజీ నాయక్, నాగేశ్వరావు, ఆశోక్,టీడీపీ నాయకులు నున్న. రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాలకు దెబ్బతిన్న సామూహిక మరుగుదొడ్లు

**- బొల్లోనిపల్లి మాజీ సర్పంచ్ అర్కాల రాజు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/జూన్ 09 (అక్షరం న్యూస్):**



ప్రకృతి వైపరీత్యాలతో గ్రామంలో నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయని బొల్లోనిపల్లి మాజీ సర్పంచ్ అర్కాల రాజు అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామంలో నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల పై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో గ్రామానికి మంజూరైన సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం కోసం గ్రామంలో ఉన్న సర్వే నంబర్ 454 లో స్థలం కేటాయించగా, ఆ స్థలంపై కొందరు వివాదాలు లేవనెత్తగా, దానిని మరోచోటికి మార్చి నిర్మించామని తెలిపారు. కాగా వర్షాలకు వాగు ఒడ్డున నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు ధ్వంసమై, నిరుపయోగంగా మారాయని అన్నారు. దీంతో మరుగుదొడ్లలకు సంబంధించిన వస్తువులను భద్రపరిచామని తెలిపారు. గత ప్రభుత్వంపై, చేసిన పనులపై అనవసరమైన ఆరోపణలు చేయడం కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తున్నారని తగదని హితవు పలికారు. కావాలనే తనపై ధ్వజమెత్తారు.

## ముందస్తుగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 9 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా ముందస్తుగా జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా కరీంనగర్ లోని వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్దులకు పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు అభిమానులు గుంటి మధుకర్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, నిస్సార్, సందీప్ రావు, అజయ్, వరాల అనిల్, రొడ్డ అనిల్, అస్లాం, రావుల క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ను సన్మానం చేసిన ఎస్ఐ




**మద్నూర్ / జూన్ 09 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వెంకటరమణ స్థాన చలనం ( బదిలి ) కావడం జరిగింది. ఆదివారం రోజున బదిలి పై వెళ్తున్న వెంకటరమణ కు ఎస్. ఐ. శ్రీకాంత్ పూలమాల పుష్ప గుచ్చం, శాలువా కప్పి సన్మానం చేశారు. ఎస్. ఐ. శ్రీకాంత్ మాట్లాడుతూ ఉద్యోగ విధులలో ఉద్యోగస్థులకు స్థాన చలనం సహాజం అని తెలిపారు. మద్నూర్ పోలీస్ స్టేషన్ లో వెంకటరమణ ఉమ్మడి మండల ప్రజలతో స్నేహ పూరిత వాతావరణం కల్పించి ప్రజలకు పోలీస్ సేవాలు అందించడం జరిగిందని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమం లో ఎస్. ఐ. శ్రీకాంత్, తోటి పోలీస్ సిబ్బంది సాయన్న, సురేష్ (జాందార్లు ), సంతోష్, రాజ్ కుమార్, విట్టల్, సాయిలు, విట్టల్, గడ్డం లక్ష్మణ్, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లు భట్టి విక్రమార్కను కలిసిన కాపా సుధాకర్..



**ఖమ్మం/ తల్లాడ జూన్ 9 (అక్షరంన్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ కలిశారు. ఆదివారం మధిర క్యాంప్ కార్యాలయంలో భట్టి విక్రమార్కను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు చర్చించుకుని మండలంలో పలు విషయాలను ఆయన డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.